# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# ఆరంభముల పుస్తకము

## రెండవ త్రిమాసం



**ఏప్రిల్, మే, జూన్ - 2022**


గ్రంథకర్త :

**జాక్విస్ బి.డేఖాన్**

అనువాదం :

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక


| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | సృష్టి | మార్చి 26-ఏప్రిల్ 1 | 7 |
| 2. | పతనము | ఏప్రిల్ 2-8 | 15 |
| 3. | కయీను మరియు అతని వారసత్వము | ఏప్రిల్ 9-15 | 23 |
| 4. | జలప్రళయము | ఏప్రిల్ 16-22 | 31 |
| 5. | సకల దేశములు మరియు బాబెలు | ఏప్రిల్ 23-29 | 39 |
| 6. | అబ్రహాము యొక్క మూలములు | ఏప్రిల్ 30-మే 6 | 48 |
| 7. | అబ్రహాముతో నిబంధన | మే 7-13 | 56 |
| 8. | వాగ్దానము | మే 14-20 | 65 |
| 9. | కపటోపాయముచే వెళ్ళగొట్టి స్థానమును ఆక్రమించిన యాకోబు | మే 21-27 | 73 |
| 10. | యాకోబు -ఇశ్రాయేలు | మే 28-జూన్ 3 | 82 |
| 11. | కలలు కనిన యోసేపు | జూన్ 4-10 | 91 |
| 12. | యోసేపు -ఐగుప్తు దేశపు యువరాజు | జూన్ 11-17 | 101 |
| 13. | ఐగుప్తులో ఇశ్రాయేలు | జూన్ 18-24 | 110 |

సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **క్లిఫర్డు ఆర్.గోల్డు స్టెయిన్** |
| సహాయ సంపాదకుడు | : | **సొరయ హుమయూని** |
| సహ సంపాదకుడు | : | **షారోన్ థామస్ క్రూస్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టినస్** |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | **ట్రిసి యావెగ్** |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | **డ్వెయిన్ ఎస్ మాండ్** |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.


సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరపున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

**ఫోన్ : 040-23200079, 23201832**

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్ధన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్ధన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | ............................ |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | ............................ |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్ధన | (చేయువారి పేరు) | ............................ |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | ............................ |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | ............................ |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | ............................ |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్ధన | (చేయువారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్ధన | (చేయువారి పేరు) | ............................ |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్ధము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్ధనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్ధగంటలో పాఠమును బోధించి, ప్రార్ధనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ............................................. పాస్టరు ........................................

# ఉపోద్ఘాతం : ఆరంభము యొక్క గ్రంథము

ఆదికాండము అంతయు యేసును గూర్చియే. యేసు మన సృష్టికర్త. యేసు మన పోషకుడు, రక్షకుడు, ఆదికాండమును మోషే వ్రాసిన కొన్ని వేల సంవత్సరముల తరువాత, ఆ పితరుని యొక్క మాటలతోనే అపొస్తలుడైన యోహాను సృష్టి వృత్తాంతముతో యేసును బహిరంగపరచెను.

"ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడైయుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్దనుండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను" (యోహాను 1:1-4).

ఇక్కడ యోహాను వ్రాసినది ఏమిటి? 'ఆదియందు' మునుపెన్నడు ఉనికిలో లేని పదార్థము లేక విషయాలు యేసు ద్వారా ఉనికిలోనికి వచ్చెను. ఉనికిలో ఉన్నదేదియు యేసు లేకుండా కలుగలేదు. సృష్టియావత్తు అనగా విశ్వములో కూలిపోతున్నాయా అనే రీతిలో ముళ్ళ అగ్ని బంతులవలె కనిపించే నక్షత్ర గుంపులు నక్షత్ర వీధులలో ప్రకాశవంతముగా మహా వేగముతో కదులుచున్న వాటితోపాటు జీవకణములలోని శక్తి తరంగాలలోనికి ఆశ్చర్యకరమైన రీతిలో జన్యు పదార్థము (డి.ఎన్.ఎ) శ్రద్ధగా అల్లుకునేటట్లు యేసు సృష్టించిన, దానినంతటిని కాపాడుచున్నాడు. పరిశుద్ధ లేఖనములలో పొందుపరచబడిన ఈ సృష్టిని గురించి మరియు ఆ సృష్టిని ఆయన ఏవిధముగా విమోచించుచున్నాడో అనే వృత్తాంతమునంతటిని ఆదికాండము వివరించుచున్నది. అందుచేత మన యొక్క ఆరంభములను గూర్చి ప్రపంచములో మరే ఇతర గ్రంథములో కనిపించని విధముగా అధికార సమాచారమును ఆదికాండము అందించుచున్నది.

'జెనిసిస్' అనే ఆంగ్ల పదము (ఆదికాండము) 'ఆదియందు లేక ఆరంభములో అనే భావమునిచ్చే గ్రీకు పదమైన 'జెనిసిస్' నుండి పుట్టినది. గ్రీకు పదమైన 'జెనిసిస్' హీబ్రూ పదమైన 'బెరిషిట్' అనే మాట నుండి పుట్టినది. ఆదికాండము యొక్క మొదటి మాటైన 'ఆదియందు' అనే పదము హీబ్రూ పదమైన 'బెరిషిట్' యొక్క అర్థమైయున్నది. అందుచేత 'ఆదియందు' అనే పదమే బైబిలంతటికి మొదటి మాటయైయున్నది. పరిశుద్ధ లేఖనమంతయు ఆదికాండము అందించే పునాది మీద ఆధారపడియున్నది. ఆదికాండము ప్రథమ గ్రంథము కాబట్టి బైబిలులో ఉన్న తరువాత పుస్తకములన్నింటికి అది పునాదియైయున్నది. మరియు ఈ మొదటి పుస్తకమైన ఆదికాండము నుండి ఎంచుకొనిన వాక్యములే అధికముగా బైబిలులోని ఇతర పుస్తకాలలో వ్రాసారు.

మానవ జాతిగా మనము ఏమైయున్నామో అనే విషయాలను మరెక్కడా దొరకని రీతిలో ఆదికాండము పుస్తకములో పేర్కొనుట వలన ఈ పుస్తకము మనకు చాలా ప్రాముఖ్యమైనది. మానవులమైన మనము యాదృచ్ఛికముగా లేక ఆకస్మికముగా భౌతిక పరమైన ఈ విశ్వములోనికి ఉద్భవించామనే ప్రచారము జరుగుచున్న ఈ దినములలో ఆదికాండము యొక్క అవసరము మరింత ఎక్కువ ఉన్నది. మనము మానవులముగా "క్రమపర్చబడిన మట్టి ముద్ద"యై యున్నామని ఒక భౌతిక శాస్త్రవేత్త పేర్కొన్నాడు. (ప్రకృతి సూత్రాలే క్రమపర్చబడినవని నమ్ముచున్న ఈ దినములలో అతని ఆలోచనను బట్టి ఒక విధముగా అది నిజమనిపిస్తుంది. అయితే ఆదికాండము మన యొక్క నిజమైన ఆరంభమును గురించి వివరిస్తూ మనము ఒక

పరిపూర్ణమైన లోకములో ఉద్దేశపూర్వకముగానే దేవుని యొక్క పోలికలో పరిపూర్ణులముగా సృష్టింపబడితిమని సాక్ష్యమిచ్చుచున్నది. అదే సమయములో ఇప్పటి మన ఈ లోకము మరియు మానవులమైన మనము ఎందుకు పరిపూర్ణముగాలేమో అనే సందర్భములో ఆదికాండము మానవుని యొక్క పతనమును గూర్చి సవివరముగా వివరించుచున్నది.

**వేదన మరియు మరణమును అందించుచున్న ఈ లోకములో రక్షణ అనే దేవుని యొక్క వాగ్దానము ద్వారా ఆదికాండము మనకు ఓదార్పును కలుగజేయుచున్నది.**

ఆసక్తిని ఉత్సాహాన్ని కలిగించే అద్భుత కార్యములకు సంబంధించిన సృష్టి, జన్మములు, రంగుల ధనుస్సు వంటి ఏదైన మరియు దేవుని యొక్క పరిశుద్ధమైన సన్నిధిని సాక్ష్యములుగా నిలిచిన కొన్ని తీర్పులను (జలప్రళయము సొదొమ గొమొఱ్ఱాల నాశనమైన) గూర్చి భక్తి పూర్వకమైన భయమును ఆదికాండము కలుగజేయుచున్నది. అయితే అదే సమయములో ఆదికాండము పుస్తకము అత్యున్నతమైన త్యాగమునకు సాదృశ్యమైన మానవ ప్రేమకు సంబంధించిన అనేక కథనములను (యాకోబు రాహేలు) ద్వేషమునకు సంబంధించిన కథనము (యాకోబు ఏశావు) జన్మమునకు సంబంధించిన (ఇస్సాకు, యాకోబు, యాకోబు యొక్క కుమారులు) మరణమునకు సంబంధించిన (శారాయి, రాహేలు, యాకోబు, యోసేపు, హత్యకు సంబంధించిన (కయీను షిమ్యోను మరియు లేవి) అపరాధములను క్షమించే విషయములో (ఏశావు మరియు యాకోబు, యోసేపుఅతని సహోదరులు) అందులో పేర్కొనడం జరిగింది. ఆదికాండము నీతి పాఠములకు సంబంధించిన (కయీను, బాబెలు) ఉపదేశ గ్రంథముగాను, విశ్వాసమునకు సంబంధించిన (అబ్రహాము, యాకోబు) నిరీక్షణ మరియు విమోచనమునకు సంబంధించిన వాగ్దానము (సర్పము యొక్క తలను నలుగగొట్టుట, వాగ్దాన భూమి వంటి) ఎన్నో మానవ అనుభవములకు చెందిన విషయాలు ఈ గ్రంథములో భద్రపరచబడియున్నవి.

ఈ త్రైమాసికములో ఆదికాండ గ్రంథమును చదివి ధ్యానించుటయే గాక అబ్రహాము, ఇస్సాకు మరియు యాకోబుల దేవుని మరియు సృష్టికర్తయైన ప్రభువును గూర్చిన ఎన్నో ఆహ్లాదకరమైన వృత్తాంతములను వినుచూ దేవునితో నమ్మకముగా నడుచుటకు ఈ గ్రంథము దోహదపడుతుంది.

ఈ గ్రంథమును మనము అధ్యయనము చేయునప్పుడు అందులో పేర్కొనబడిన భౌగోళిక ఉద్యమములు అనగా ఏదెను నుండి బాబెలు, వాగ్దాన భూమి నుండి ఐగుప్తుకు మరల తిరిగి వాగ్దాన భూమికి వంటి విషయాలు, ఈ లోకంలో సంచార యాత్రలో ఉన్నామనియు, అదే సమయములో నిజమైన మరియు శాశ్వతమైన వాగ్దాన భూమిలోనికి అనగా నూతన ఆకాశము, నూతన భూమిని త్వరలో స్వతంత్రించుకొనబోవుచున్నామనే నిరీక్షణ మనలో కలుగునట్లు పోషింపబడుదుము. ఈ గ్రంథమందు పుటలను తిరగ వేసేటపుడు అందులో కనిపించే అనేక జీవిత చరిత్రల ద్వారా మానవులు ఏ కాలానికి, ఏ స్థలమునకు ఏ సంస్కృతికి, ఏ పరిస్థితులకు చెందిన వారైన అనేక రీతులలో అందరూ ఒకటే అని, అందులో మనము భాగమని గ్రహించాలి.

ఈ సబ్బాతు పాఠాల గ్రంథకర్త జాక్వియస్ బి డేఖాన్, ఆండ్రూస్ విశ్వ విద్యాలయం, ఎడ్వంటిస్టు థియోలజికల్ సెమినరీ హీబ్రూ మరియు పాత నిబంధన విభాగంలో పదవీ విరమణ చేసిన తరువాత ప్రస్తుతము గౌరవాచార్యుడుగా తన సేవలను అందించుచున్నాడు.

1వ పాఠం మార్చి 26-ఏప్రిల్ 1

# సృష్టి

సబ్బాతు మధ్యాహ్నము మార్చి 26

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : కీర్తన 100:1-3; ఆది 1, 2 అధ్యాయములు, నిర్గమ 40:33; మత్తయి 25:14-30; 19:7-9.**

**కంఠతవచనం : "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది1:1).**

ఆదికాండము పుస్తకము మరియు బైబిలంతయు దేవుడు చేసిన సృష్టికార్యముతో ఆరంభమగుచున్నది. మానవుని యొక్క మరియు బైబిలు చరిత్ర అంతయు సృష్టితోనే ఆరంభమైయున్నది. గనుక ఈ వాస్తవము చాలా ప్రాముఖ్యమైనదిగా పరిగణింపబడుచున్నది. మానవునికి సంబంధించిన సంఘటనలలోను మరియు బైబిలు చరిత్రలోను సత్యము మరియు ఖచ్చితత్వము ఉందని అర్ధమగుచున్నది.

దేవుడు మరియు మానవునికి సంబంధించిన సృష్టి పాఠములు ఆదికాండము 1,2 అధ్యాయములలో ఉన్నవి. ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేసేటప్పుడు ఏడవదిన సబ్బాతుకు సంబంధించిన లోతైన భావమును అర్ధము చేసుకుంటాము. దేవుడు తన స్వరూపములో మానవులను నేల మంటి నుండి సృష్టించెను అనే విషయమును గూర్చి లోతుగా ఆలోచిస్తాము. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షము యొక్క ఉద్దేశము మరియు జీవ వృక్షముతో దానికున్న సంబంధమును తెలుసుకొనుటకు ఆసక్తిని కనుపరుస్తాము.

బైబిలు వృత్తాంతములయొక్క ఆరంభములకు సంబంధించిన అతి ప్రాముఖ్యమైన పాఠమైన "కృప" అనునది కేవలం మన ఉనికికి కారణమైయున్నదని గ్రహించగలము. మానవులను సృష్టించకపూర్వమే దేవుడు భూమ్యాకాశములను సృష్టించెను. మనము సృష్టించబడిన విధానము, మన విమోచనము కూడా దేవుని నుండి వచ్చిన ఒక వరమైయున్నది. సృష్టి, విమోచనము అనే రెండు భావములు ఏడవదిన సబ్బాతు ఆజ్ఞలలో ఇమిడియుండుట ఎంత గంభీరమైన విషయము.

–ఏప్రిల్ 2 సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం మార్చి 27

## సృష్టికర్తయైన దేవుడు

**కీర్తన 100:1-3 చదువుడి. సృష్టికర్తయైన దేవుని యెడల మానవుని యొక్క ప్రతి స్పందన ఏమిటి? ఎందువలన?**

..............................................................................................

సృష్టి వృత్తాంతములోని మొదటి వర్తమానము "దేవుని గూర్చియై యున్నదని ఆదికాండము 1వ అధ్యాయము వివరిస్తుంది". "ఆదియందు దేవుడు (ఆది 1:1) అని అది

తర్జుమా చేయబడింది. ఆ వాక్యములోని మొదటి వరుసలలో (ఆది 1:1) "దేవుడు" అనే మాట ఆ వాక్యమునకు మధ్యలో అమర్చబడినది. హెబ్రీ భాష యొక్క సాంప్రదాయము ప్రకారము దేవుని యొక్క ప్రాధాన్యతను తెలియపర్చుటకు "దేవుడు" అనే మాటను ఒత్తి పలికేవారు. సృష్టి యొక్క వివరణలో కూడా సృష్టించిన వాడు దేవుడని ఒత్తి పలుకుట జరిగింది.

"దేవుని" గూర్చి ఆదికాండము పుస్తకము రెండు విధాలుగా పరిచయము చేసింది. సృష్టికి సంబంధించిన మొదటి పరిచయములో (ఆది 1:1-2:4) దేవుడు మానవులకు అతీతమైనవాడనియు అపరిమితమైనవాడనియు, ఉత్తమమైనవాడనియు, ఆయన నామము "ఎలోహిమ్" అనగా సర్వోన్నతమైన శక్తికి నిదర్శనమని భావము. ఈ నామమును బహువచనములో పిలుచుట ద్వారా ఆయనలో ఉన్న ఘనత, మహనీయతను చాటి చెప్పుచున్నది.

సృష్టికి సంబంధించిన రెండవ పరిచయములో (ఆది 21:7:25) "దేవుడు" అనగా బహు సన్నిహితముగాను, వ్యక్తిగతముగాను మరియు విశ్వమంతటకు చెందిన "యావెహ్"గా పరిచయము చేయుట ద్వారా ఆయన ఏర్పరచుకొనే బాంధవ్యమును గూర్చి బయలుపర్చుచున్నది. సృష్టికి సంబంధించిన ఈ వాక్యములు ప్రకారము మనము ఆయన మూలముగా సృష్టింపబడితిమి కాబట్టి మనంతట మనము ఉనికిలోనికి రాలేదు కాబట్టి (కీర్త 100:3). ఆయనకున్నటు వంటి అనంత వైభవము మరియు సృష్టించగలిగే సామర్థ్యమును బట్టి మరియు మనము ఆయన మీద ఆధారపడియున్నాము కాబట్టి మారు పలక కుండా దేవునికి మొక్కుపెట్టుకొనుచూ ఆయనను ఆరాధించవలసియున్నాము. ఇదే విషయాన్ని అనగా ఆరాధనకు సృష్టితో ఉన్న సహ సంబంధమును గూర్చి అనేక కీర్తనలలో పేర్కొనడం జరిగింది. (కీర్త 95:1-6; 139:13, 14; ప్రకటన 14:7తో పోల్చి, చూడుడి).

ఒక ప్రక్క దేవుడు అనంత వైభవము మరియు సృష్టించగలిగే శక్తిమంతుడైయున్నను మరొక ప్రక్క ఆయన ప్రేమామయుడు మనతో సన్నిహిత బాంధవ్యమును కలిగియుండాలని ఆశించును అనునది చాలా ప్రాముఖ్యమైన విషయము మరియు ఆయన చెంతకు మన ఆరాధన ద్వారా ఏవిధముగా చేరగలమో వివరించుచున్నాడు. "భయభక్తులు కలిగి యెహోవాను సేవించుడి. గడగడ వణకుచు సంతోషించుడి" (కీర్తన 2:11). దేవునిని రెండు రీతులుగా పరిచయము చేసే వరుస క్రమములో కూడా భావము దాగియున్నది. దేవుని సన్నిధి లోకమునకు దొరికే అన్యోన్యత మరియు ఆత్మీయతను బట్టి ఆయన యొక్క కృపను మనము వణకుచు సంతోషించెదము.

**విశ్వమంతటిని నిలబెట్టగలిగిన దేవుని యొక్క మహాశక్తిని గూర్చి ఆలోచించుడి. దేవుడు సర్వశక్తిమంతుడైయుండి కూడా మనలను ఎంతో సమీపముగా చేర్చుకొనగలడు. ఈ ఆశ్చర్యమైన సత్యము ఎందుకు ఆశ్చర్యకరమైనది?**

**సోమవారం** **మార్చి 28**

## సృష్టి

**ఆది 1:4,10,12,18,21,25,31 మరియు ఆది 2:1-3 చదువుడి. మొదటగా**

**జరిపిన సృష్టి క్రమములో “అది మంచిదని దేవుడు చూచెను” అనే పల్లవి యొక్క తాత్పర్యమేమిటి? సృష్టి కార్యము పూర్తయిన తరువాత అది సూచించే పాఠమేమి? (ఆది 2:1-3).**

..............................................................................................

..............................................................................................

దేవుడు తాను చేసిన సృష్టి క్రమములో ప్రతి విషయము “టోవ్” అది “మంచిది”గా ఉన్నదని నిర్ధారణ చేశాడు. ఇక్కడ వాడబడిన విశేషణ సంబంధమైన పదము దేవుడు చేసిన సృష్టికార్యము విజయవంతమైనదనియు మరియు అది మంచిదిగ పనిచేయుచున్నదనే భావము అందులో ఇమిడియున్నది. దేవుడు సృష్టించిన వెలుగు ప్రకాశించుచున్నది (ఆది 1:4) మరియు చెట్లు ఫలాలు ఫలించుచున్నవి.

అయితే “మంచిదిగ” ఉన్నదనే పదము కేవలము వాటి కర్తవ్యములో సామర్ధ్యతను కనుపరచుచున్నవి అనుట మాత్రమే కాకుండా అవి ఎంతో రమ్యముగా మరియు సౌందర్యవంతముగాను ఉన్నవనే భావమును (ఆది 24:16) హీబ్రూ పదమైన “టోవ్” మంచిదిగ వివరించుచున్నది. అదే సమయములో మరణమునకు సంబంధము కలిగియున్న (ఆది 2:17) పాపమునకు (ఆది 2:9) విరుద్ధమైనదిగా కూడా ఆ మాట యొక్క భావములో ఉన్నవి.

“అది మంచిదిగ ఉన్నది” అనే పద సముదాయములో సృష్టి అంతయు చక్కగా పని చేయుచున్నదనియు అది సౌందర్యముగాను మరియు పరిపూర్ణమైనదిగాను ఉన్నదనియు వివరించుటయే గాక, దానిలో పాపము అనునది లేదని ధృవీకరించుచున్నది. అప్పటి ఆ లోకము ఇప్పుడు మన లోకములో ఉన్న పాపము మరియు మరణము వంటి సంఘటనలతో మిళితమై లేదు. రెండవ సృష్టికి సంబంధించిన భావము అందులో కనబడలేదు (ఆది 2:5) చూడుడి.

ఈ విధమైనటువంటి సృష్టికి సంబంధించిన వివరణము బైబిలులో చాలా స్పష్టముగా ఉండగా ఈ లోకము అకస్మాత్తుగా జరిగిన కొన్ని సంఘటనల వలన ఒక రూపమును దాల్చి ఉనికిలోనికి వచ్చి దానిలో ఆకస్మికముగా జీవము తక్కువ స్థాయిలో ఉద్భవించి, అది పరిణామము చెంది ఇక ఉన్నత స్థితికి అంచెలంచెలుగా వృద్ధి చెంది నేడు ఈ లోకము ఈ స్థితిలో ఉన్నదనే ఒక వితండ వాదమును వినిపిస్తున్నారు.

దీనికి విరుద్ధముగా దేవుడు ఉద్దేశపూర్వకముగా లోకమును సృష్టించెనని (ఆది 1:1). బైబిలు గ్రంథకర్తలు రూఢిగా చెప్పుచున్నారు. ఈ లోకము దానంతటది ఉనికిలోనికి రాలేదు గాని దేవుడే దానిని ఆయన చిత్త ప్రకారము మరియు ఆయన మాటతో దీనినంతటిని ఉనికిలోనికి తెచ్చెను (ఆది 1:3). ఆదికాండము 1లో దేవుడు ఉపయోగించిన క్రియా పదము “బారా” అనగా సృష్టించెను దేవుడు పలికెను, తక్షణమే అది కలిగెను అనే విషయాన్ని వివరించుచున్నది.

సృష్టికర్తే యావత్తును (ఆది 1:31) సృష్టించెను మరియు అది చాలా మంచిదిగా ఉండెను. (ఆది 1:31)లో దేవుడు భూమిని ఆకాశమును సృజించెనని చెప్పబడెను. మరియు ఆ సృష్టికార్యమంతయు అనగా సబ్బాతుతో సహా ఏడు దినములలో దేవుడు పూర్తి చేసెనని ఆది 2:1 ప్రకటించుచున్నది.

ఎందువలన కోట్లాది సంవత్సరాల కాలములో పరిణామము ద్వారా ఈ లోకము అభివృద్ధి చెందినదనే వాదమును ఆదికాండములోని సృష్టి వృత్తాంతమును తిరస్కరించుచున్నది? ప్రతి విషయములోను ఈ రెండు అభిప్రాయాలు ఎందువలన విరుద్ధమైనవిగా ఉన్నవి?

మంగళవారం మార్చి 29

## విశ్రాంతి దినము (సబ్బాతు)

ఆది 2:2,3 మరియు నిర్గమ 20:8–11 చదువుడి. ఎందువలన ఏడవ దిన సబ్బాతు (విశ్రాంతి దినము) సృష్టితో సంబంధము కలిగియున్నది. మనము సబ్బాతును ఏవిధముగా గైకొనుచున్నామనే విషయాన్ని ఈ సంబంధము ఎట్లు ప్రభావితం చేస్తుంది?

..........................................................................................................

..........................................................................................................

దేవుడు తన సృష్టి కార్యమును ముగించెను గనుక ఖచ్చితముగా సబ్బాతును స్థాపించెను. మనము ఏడవదినమును సబ్బాతు దినముగా గైకొనుచున్నామంటే దేవుడు తన సృష్టి కార్యమును ముగించి అది మంచిదిగ ఉన్నట్లు చూచెనని మన విశ్వాసమును తెలియపర్చుచున్నామని అర్ధము. దేవుడు సృష్టించిన దానిలో ఉన్న విలువను మరియు దానిలో ఉన్న సౌందర్యమును దేవునితో కలిసి మనము కూడా గుర్తించుచున్నామనుటకు నిదర్శనముగా మనము సబ్బాతును గైకొనుచున్నాము.

దేవుడు తన పనినంతటినుండి ఏవిధముగా సబ్బాతుదినమున విరామము తీసుకున్నాడో మనము కూడా సబ్బాతు దినమున విశ్రమించవలసియున్నది. మనము సబ్బాతును గైకొనుట అనగా మన దేహములతో పాటు దేవుడు సృష్టించినదంతయు “మంచిదిగ” ఉన్నదని మనము కూడా ఒప్పుకొని ఆయనకు తెలియజేయుచున్నామని అర్ధము. పాతనిబంధన లేక క్రొత్త నిబంధనలో ఎక్కడ కూడా మానవ దేహము చెడ్డదని చెప్పకపోయినను పూర్వకాలములో నుండి (నవీన కాలములో కూడా) కొంతమంది నమ్మకములను బట్టి మానవ దేహము “చెడ్డది” అని పేర్కొనడం జరుగుచున్నది. అది విగ్రహారాధీకులైన అన్యమతస్థుల అభిప్రాయము. బైబిలు అభిప్రాయము కాదు. అందుచేత సబ్బాతును గైకొనేవారు వారి దేహములను కలుపుకొని దేవుడు సృష్టించిన సృష్టినంతటిని బట్టి కృతజ్ఞతగలవారై యున్నారని తెలియపర్చుచున్నారు.

మానవ చరిత్రకు మొదటి ముగింపుగా సబ్బాతు నిలిచియుంది. మరియు అది మానవ జాతి మరియు లోకము ఎదుర్కొనుచున్న వేదనలకు, దుఃఖమునకు అంతమున్నదనే నిరీక్షణకు ఒక గురుతైయున్నది. దేవుడు తన పనినంతటిని సంపూర్తి చేసెను (1రాజులు 7౦40, 51) అని అదే పదజాలమును వాడినట్లుగా చూడగలము. ఈ రెండు స్థలములలో కూడా సువార్త మరియు రక్షణ పాఠములు బోధింపబడుచున్నవి.

మానవుడు పతనమైన తరువాత, వారాంతమున వచ్చు సబ్బాతు దినము అద్భుత కార్యమైన రక్షణను గూర్చి వివరిస్తూ, ఆ రక్షణ దినము ఒక నూతన సృష్టి అనే అద్భుత కార్యము ద్వారా నెరవేరబోవుచున్నదని బోధించుచున్నది. (యెషయా 65:17; ప్రకటన 21:1). వారమంతయు అనగా అలసిపోయిన మానవులకు సబ్బాతు దినము ఏవిధముగా విశ్రాంతిని అనుగ్రహిస్తుందో ఆవిధముగానే లోకములో ఎదురయ్యే శ్రమలకు బాధలకు సమాప్తము లభించనైయున్నది.

అందువలననే రోగులను స్వస్థపర్చుటకు సబ్బాతు దినము అనువైనదిగా యేసు ప్రభువు ఎన్నుకొనెను (లూకా 13:13–16). విశ్రాంతి దినమున స్వస్థపర్చుట, వారు మన సంప్రదాయములకు విరుద్ధమని

పెద్దలు అడ్డుపడినను, స్వస్థపరచుట రక్షణ కార్యములో భాగమైయున్నదనియు, యేసు వారికి చూపించెను. అందుచేత సబ్బాతు దినము విమోచనమునకు నిరీక్షణను అనుగ్రహించుచున్నది.

**సబ్బాతు దినమున విశ్రాంతి మరియు రక్షణ అనుభవమును యేసు మనకు ఏవిధముగా చూపించాడు? మరియు నూతన ఆకాశము మరియు నూతన భూమి సృష్టించబడినప్పుడు అది ఎలా నెరవేరును?**

బుధవారం మార్చి 30

## మానవులు సృష్టింపబడిరి

ఆదికాండము యొక్క వివరణను బట్టి దేవుడు చేసిన సృష్టియంతటిలో చివరిగా మానవులను సృజించెను. భూమి ఎందుకు సృష్టింపబడెనో ఆ లక్ష్యము నెరవేరుట కొరకు దేవుడు భూమి మీద జరిపిన సృష్టి అంతటిలోను ఉన్నత స్థితిలో ఉండే విధముగా మానవులను సృష్టించెను.

**ఆది 1:26-29; 2:7 చదువుడి. మానవుని యొక్క సృష్టి విషయములో రెండు విభిన్న వివరణల మధ్య ఉన్న సంబంధము ఏమిటి?**

........................................................................................................

మానవులు దేవుని స్వరూపములో సృజింపబడిరి అని బైబిలు చాలా స్పష్టముగా ప్రకటించిన అనేక విషయాలలో ఇది ఒకటి. కేవలం మానవులు మాత్రమే దేవుని స్వరూపములో సృజింపబడిరి. జంతువులను దేవుడు వాటి వాటి జాతుల ప్రకారము సృష్టించెను (ఆది 1:25) దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. (ఆది 1:27) ఈ విధానమునుబట్టి మానవుల యొక్క ఆధ్యాత్మిక స్వభావము అనగా దేవునితో ఆధ్యాత్మిక బాంధవ్యమును కలిగియుండుట చేత ఒకరితో ఒకరు ఆధ్యాత్మిక బాంధవ్యమును కలిగియుండుటకు ఆస్కారమున్నది. బాంధవ్యము వలన పరిపాలన బాధ్యతలను నిర్వహించుటకు అవసరమైన ఆధ్యాత్మిక నడుపుదల లభించును.

ఈ అవగాహనలు నిజమైనప్పటికి, సృష్టికి సంబంధించిన భౌతిక వాస్తవములు అందులో జత చేయబడలేదు. "దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" (ఆది 1:26)అని రెండు విషయాలు పేర్కొనడం జరిగింది. హీబ్రూ పదము "ట్సెలెమ్" పోలిక అనునది భౌతిక శరీరము యొక్క యదార్థమైన ఆకారమును సూచించుచుండగా "డి మెట్" అనే పదము స్వరూపమును అనగా దైవికమైన వ్యక్తిత్వము యొక్క నిగూఢమైన లేక పైకి కనిపించని లక్షణాలకు పోల్చదగినవిగా ఉన్న వాటిని సూచించుచున్నది.

అందుచేత హీబ్రూ పదము యొక్క భావమును బట్టి దేవుని పోలిక అనగా బైబిలు సంబంధమైన పరిపూర్ణమైన స్వభావమును గూర్చి వివరించుచున్నదని అర్ధము చేసుకొనవలసియుంది. బైబిలు వాక్యము ప్రకారము మానవులు భౌతికముగాను, ఆధ్యాత్మికముగాను దేవుని పోలికలో సృష్టింపబడిరి. 'ఆదాము సృష్టికర్త యొక్క చేతుల నుండి వచ్చినపుడు భౌతికముగాను, మానసికముగాను మరియు ఆధ్యాత్మికముగాను తన సృష్టికర్తను పోలియున్నాడు' - విద్య, అనే పుస్తకములో పుట 15, ఎలెన్. జి వైట్ యొక్క వాఖ్యానములో నుండి సేకరించబడినది.

అన్ని విషయాలలో దేవునిని పోలియున్నాడనే అభిప్రాయములను బట్టి చూచినపుడు భౌతిక దేహమును గూర్చి కూడా అనే అర్ధమును కలిగియుండుట వలన "నరుడు జీవముగల వాడయ్యెను" (ఆది 2:7) అనగా ఉన్నది ఉన్నట్లు చెప్పుకొనిన యెడల "నరుడు జీవాత్మ ఆయెను (ఎఫెసీ) దేవుడు తయారు చేసాడు. మరియు దేవుడు జీవ వాయువును ఊదగా అది జీవ సంబంధమైన సామర్ధ్యమును పొందింది. ఇందులో రెండు లక్షణములున్నవి. నేలమంటి నుండి తీయబడెను. జీవ వాయువును ఊదగా జీవము (ఆధ్యాత్మికమైనది) మరియు ప్రాణము భౌతికమైనదిగా ఉన్నది.

దేవుడు మూడవ క్రియను చేసాడు. అందులో ఈసారి పురుషుని యొక్క దేహములో నుండి స్త్రీని నిర్మించెను (ఆది 21:21,22) ఆ విధముగా స్త్రీని నిర్మించుట ద్వారా, ఆమె స్వభావములో పురుషునికి విభిన్నముగా కాకుండా ఒకే స్వభావం కలిగియుంటుంది.

**గురువారం** **మార్చి 31**

## మానవ జాతి యొక్క విధి

దేవుడు మొదటి మానవుని సృష్టించిన వెంటనే అతనికి మూడు వరాలను అనుగ్రహించెను. ఏదెను వనము (ఆది 2:8) ఆహారము (ఆది 2:16) మరియు స్త్రీ (ఆది 2:22).

**ఆది 2:15-17 చదివి సృష్టి యెడల దేవుని యెడల మానవునికున్న బాధ్యత ఏమిటి? ఈ రెండు బాధ్యతలు ఏవిధంగా సంబంధం కలిగియున్నవి?**

..............................................................................................

దేవుడు మానవుని ప్రకృతి పరిసరాలలో నివసించమని ఉంచి ఏదెనులో ఒక తోట వేసి దానికి కావలి కాయుచు సేద్యపర్చమని చెప్పెను (ఆది 2:15). క్రియాపదమైన "అవడ్" అనగా కాచుకొనియుండు మరియు "పనిచేయుచు" అనే భావము. ఒక వరమును పొందినంత మాత్రము సరిపోదు. దానిని ఆధారము చేసుకొని పనిచేయాలి, మరియు దానిని ఫలవంతమైనదిగా తీర్చిదిద్దాలి. దీనికి సంబంధించి "తలాంతులు" అనే ఉపమానము ద్వారా యేసు పాఠమును బోధించుచున్నాడు. (మత్తయి 25:14-30). "క్రియాపదమైన "షమక్" అనగా నీవు పొందిన దానిని సంరక్షించవలసిన బాధ్యత నీ మీద ఉంచబడెను" అనే అర్ధమును కలిగియున్నది.

రెండవ బాధ్యత తన ఆహారము విషయమైనది. మానవులకు దేవుడు ఆహారమును ఇచ్చెనని జ్ఞాపకముంచుకోవాలి (ఆది 1:29) "దేవుడు ఆదాముతో, ఈ తోటలో ఉన్న ప్రతి వృక్షఫలమును నిరభ్యంతరముగా తినవచ్చును" అని చెప్పెను (ఆది 2:16). మానవులు వృక్షములనుగాను ఫలములను లేక ఆహారమును సృష్టించలేదు. అవి ఒక వరము మాత్రమే ఒక కృపావరముగా ఇవ్వబడెను.

అయితే ఇక్కడ ఒక ఆజ్ఞ కూడా ఉన్నది. ప్రతి వృక్షఫలమును నీవు నిరభ్యంతరముగా తిని ఆనందించవచ్చును. అది ఉదారముగా ఇవ్వబడిన దేవుని వరమైయున్నది. ఈ కృపలో భాగముగా దేవుడు ఆంక్షనొక దానిని విధించెను. ప్రత్యేకముగా ఒక చెట్టు యొక్క ఫలములను

తినకూడదని చెప్పెను. ఎటువంటి ఆంక్షలు లేకుండా ఆహారమును తినుటలో ఆనందించడము మరణమునకు నడిపించును. ఈ నియమము ఏదెను వనమునందే ఉన్నది. మరియు అనేక రీతులలో ఆ నియమము నేడు కూడా ఉన్నది.

మూడవ వరమైన స్త్రీకి సంబంధించిన విషయములో ఉన్న బాధ్యత మూడవది.

"కాబట్టి పురుషుడు తన తండ్రిని, తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమైయుందురు" (ఆది 2:24).

అసాధారణమైన ఈ వాక్యము ఒక శక్తివంతమైన రీతిలో చెప్పబడినది. ఇందులో వైవాహిక జీవితానికి సంబంధించిన మానవ బాధ్యతలను ప్రధానాంశముగా నొక్కి చెప్పడం జరిగియున్నది. దాంపత్య జీవితమునకు సంబంధించి భార్యభర్తలిరువురు "ఏక శరీరులై" అనగా ఒక వ్యక్తిగా కలిసి పోవలసియున్నదనే బాధ్యతను గుర్తు చేస్తున్నది (మత్త 19:7–9తో పోల్చి చూడుడి).

ఇక్కడ వ్యక్త పరచిన కారణమును బట్టి పురుషుడు (స్త్రీ కాదు) తన తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనవలెను. బైబిలు గ్రంథము సాధారణముగా పురుషలింగములో వ్యవహరించినది. కాబట్టి ఈ ఆజ్ఞలో పురుషుని గూర్చి చెప్పబడిన వారు వివాహము విషయములో అది దేవుని నుండి వచ్చిన వరము కాబట్టి వివాహ బంధములో ఇమిడియున్న విశ్వాస్యత నెరవేరునట్లు హత్తుకొనవలెను. "ఏక శరీరముగా ఉండవలెను అనే బాధ్యతను గుర్తు చేస్తున్నది (మత్తయి 19:7–9తో పోల్చి చూడుడి).

ఇక్కడ వ్యక్తపరచిన కారణమును బట్టి పురుషుడు (స్త్రీ కాదు) తన తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనవలెను. బైబిలు గ్రంథము సాధారణముగా పురుషలింగములో వ్యవహరించినది. కాబట్టి ఈ ఆజ్ఞలో పురుషుని గూర్చి చెప్పబడినను వివాహము విషయములో అది దేవుని నుండి వచ్చిన వరము కాబట్టి వివాహ బంధములో ఇమిడియున్న విశ్వాస్యత నెరవేరునట్లు హత్తుకొనవలెను, ఏక శరీరముగా ఉండవలెను అనే బాధ్యత పురుషుడు మరియు స్త్రీ ఇరువురి మీద ఉన్నది.

**దేవుడు నీకనుగ్రహించిన అన్ని విషయాలను గూర్చి ఆలోచించుకో నీకు అనుగ్రహింపబడిన వాటి యెడల నీ బాధ్యతలు ఏమిటి?**

## శుక్రవారం ఏప్రిల్ 1

# అదనపు అధ్యయనము

**ఎలెన్ జి వైట్ వ్రాసిన విద్యలోని విజ్ఞాన శాస్త్రము మరియు బైబిలు పుటలు 128, 129 విమోచన వృత్తాంతములోని "సృష్టి" పుటలు 21, 22.**

"ప్రకృతికి సంబంధించిన విజ్ఞాన శాస్త్రము మరియు ప్రకటన గ్రంథము ఈ రెండు కూడా ఒకే వ్యూహకర్తయైన దేవుని నుండి వచ్చినవి. కాబట్టి ఏక స్వరముతో సామరస్యముగా మాట్లాడుచున్నవి. వేర్వేరు భాషలలోను వేర్వేరు పద్దతుల ద్వారా ఒకే విధమైన గొప్ప సత్యములను గూర్చి అవి సాక్ష్యమిచ్చుచున్నవి. విజ్ఞానశాస్త్రము నిరంతరము ఆశ్చర్యకరమైన నూతన విషయాలను బయలుపర్చుచునే ఉంటుంది. విజ్ఞాన శాస్త్రము పేరట జరుపబడుచున్న

పరిశోధనలు ద్వారా గాని మరే ఇతర విషయాలైనను వాటిని సరియైన రీతిలో అర్ధము చేసుకున్న యెడల అవేవియు కూడా దైవ ప్రేరేపితమైన విషయాలతో విబేధించుట గాని లేక వాటితో సంఘర్షణ ధోరణికి గాని చోటివ్వదు. ప్రకృతి పుస్తకము మరియు వ్రాయబడిన పరిశుద్ధ లేఖనములు (బైబిలు) ఒక దానిపై మరొకటి వెలుగును ప్రసరించును. దేవుడు పనిచేయుచున్న చట్టముల విషయమై అవి మనకు బోధించుచు దేవునితో మనకు పరిచయము ఏర్పడులాగున అవి సహాయపడును.

"ప్రకృతిలో పరిశీలించిన సత్యములను వక్రీకరించి ఊహా సంబంధమైన విషయాలను వాటికి జోడించి ఏవో తప్పుడు అభిప్రాయాలను వ్యక్త పరచుట వలననే విజ్ఞానశాస్త్రమునకును మరియు దేవుని చేత ప్రేరేపితమైన వాక్యమునకును మధ్య విబేధములు ఏర్పడవచ్చును. అట్టి పరిస్థితులలో విజ్ఞాన శాస్త్రము మరియు బైబిలు సామరస్యముగా కలిసి పనిచేయుటకు ఎన్నో అవకాశములున్నవి. మోషే వ్రాసిన సృష్టి క్రమమును లక్షలాది సంవత్సరములకు సంబంధించిన విషయాలుగా ఉన్నట్లు బోధించుచు పరిణామ సిద్ధాంతమును బలపర్చుచున్నది. అగాధము నుండి భూమి ఉద్భవించుటకు కొన్ని లక్షల సంవత్సరాలు పట్టిందని విజ్ఞాన శాస్త్రము బోధించుచు, బైబిలుతో విభేదిస్తుంది.

విజ్ఞాన శాస్త్రము పేరున వెలువడుచున్న నిర్ణయాలు అసందర్భమైనవి, మరియు ఎవరూ వాటిని అడగకపోయినను, కలవరమును పుట్టించుటకు వాటిని ప్రచురించుచున్నారు. బైబిలు తనంతట తాను విబేధించుకొనకుండా దానితో అది సామరస్యముగానే ఉన్నది. బైబిలు ప్రకృతి ధర్మములను కూడా బోధించుచున్నది. –ఎలెన్ జి వైట్ విద్య, పుటలు 129,129.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఆరంభములను గూర్చిన వృత్తాంతములు లేక కథనములు కేవలము కల్పితములని నమ్మినయెడల మన విశ్వాసము ఎందుకు దెబ్బ తింటుంది? బైబిలు కథనములు చారిత్రాత్మకమైనవని నమ్ముటకు గల ఆధారములు ఏమిటి? వాటి విషయమై యేసు ఇచ్చిన సాక్ష్యము ఏమిటి?

2. భూమిని జాగ్రత్తగా కాపాడుకొనవలసియుందనే విషయములో ఆదికాండములోని సమాచారము మనకు ఏమి బోధించుచున్నది? మనము సృష్టిని పూజించకుండా సృష్టిని ఏవిధముగా కాపాడుకొనగలము? విగ్రహారాధన ద్వారా సృష్టి కర్తను ఏవిధముగా వ్యతిరేకిస్తున్నారు?

3. పాపము వలన మొదటిగ సృష్టింపబడినవన్నిటిలోను మార్పులు సంభవించగ, అవి సృజింపబడినప్పుడు "మంచిదిగ" ఉన్న ఆ స్థితిని సృష్టిలో మనము ఎట్లు గుర్తించగలము?

❖❖❖